


"డియర్,

ఉత్తరాలు వ్రాయడమనేది ఒక పెద్ద కళ అంటారు. అది ఒప్పుకుంటూనే, ఉత్తరాలు వ్రాయడంలో కళాకళలు చూపించే నేను, నిన్నటికి నిన్న క్షేమంగా ఉన్నానంటూ కారు ముక్క రాసి, ఏం కొంప మునిగిపోయిందని ఈ బేరింగుకవరు వ్రాస్తున్నానో నీ ఊహాకికూడా అందదు. చిన్నప్పటినించి నా విషయాల్లో ఎదటివాళ్ళను ఒకే సస్పెన్సులో పెట్టి చంపడం నాకు చాలా సరదా అయిన విషయాల్లో ఒకటి అనిమాత్రం నీకు తెలుసునని నాకు తెలుసు కాబట్టి, పెద్ద సస్పెన్సుతో చంపుతున్న నిన్ను కించిత్తు బాధపెడుతున్నందుకు నాకూ చాలా ఇదిగానే ఉందే, విశాలీ!

నా ఎదటివాళ్ళ అరికాలో ముల్లు గుచ్చుకుంటే నా గుండెలో గునపం దిగినట్లు బాధపడే నేను, నా మనస్సులోని సంతోషంమాత్రమే పంచిఇచ్చి, బాధ ఏకాంతంలో వగచేందుకు దాచుకునే నేను, ఇన్నాళ్ళ— ఇన్నేళ్ళ ధైర్యస్థైర్యాలని వదిలి ఈనాడు బేలలా, నీ ముందు బయటపడిపోతున్నానంటే, నా గుండె లోతులన్నీ వే దాచుకున్న బాధామయస్మృతులలో నిండిపోయి, ఇక పలం లేక నీరు మెరకప్రదేశాలవైపు తిరిగినట్టుందే! కదూ?

నువ్వేమైనా అనుకో. నువ్వు ఎంతగానైనా బాధ పడు. అయినాసరే, ఒకేఒక్క మనిషిముందు జీవితంలో ఒకేఒకసారి బయటపడిపోవడానికి సిద్ధపడాను కాబట్టే నీ బాధనీ, నీకు నామీదున్న ప్రేమ అప్యాయతలనీమరిచి, ఈసారి తొలిసారిగానూ,

**ఆశయాలు సిద్ధించడంమీదనే దృష్టి కేంద్రీకరించే మనుషులు, అవి నెరవేరనినాడు, జీవితంలో ఓటమిని అంగీకరించి వేదాంతులుగానైనా మారిపోతారు, లేకపోతే పిచ్చివారుగానైనా తయారవుతారు. అనురాగాలు ఎండమావుల్లాటివి. భ్రమలో దూరతీరాలవరకూ పరిగెత్తించి ఒంటరిగా మిగిల్చిపోతాయి.**

తుదిసారిగానూ నా బాధలనీ, జ్ఞాపకాలనీ నీతో పంచుకునేందుకు, నీ అనుమతి ముందుగా నేను తీసుకోనందుకు నన్ను క్షమించిమాత్రం, విశాలీ, ముందుకు నడు.

ఇవి నే ప్రారంభించబోయే మహాకావ్యానికి నాంది వాక్యాలు.

అంతే!

ఏదో మీ అందరిలానే చేత ఒక యోగ్యతాపత్రం పట్టుకుని నేను ఉద్యోగరంగంలోకి దుమికానని మిమ్మల్ని నమ్మించేందుకు చాలా తీవ్రంగా కృషిచేసి, అందులో మాటికి మారుపాళ్ళా విజయంపొందిన నేను, ఒక్కోసారి ప్రేమతో కట్టివడవేసి, ఆప్యాయతతో లాలిస్తూ, అమాయికత్వంతో నన్ను పదే పదే వేదించే నీ ప్రశ్న కివాడుమాత్రమే సరిఅయిన జవాబు ఇస్తున్నాను. ఇదిమాత్రం నిజం.

నలుగురన్నదమ్ములుండీ, చేత బోలెడు స్వాతంత్ర్యం ఉండీ, వెనక బోలెడు ఆస్తి కలిగి, కోరబోయే కోరికలని కన్నులలోనించే చదివేసి తీర్చే తల్లితండ్రు లుండీ,

నే నింతకాలం ఎలా ఉద్యోగం చేసాను? దానిలోని అంతర్యమేమిటో?" అనేదే కదూ నీకు జవాబు దొరకని ప్రశ్న?

సృష్టిరహస్యాలు సంపూర్తిగా తెలుసుకుని, ఇదీ అని తన నిర్ణయాన్ని సిద్ధాంతీకరించిన ప్రబుద్ధులు లేకపోయినా, జన్మజన్మాల సంస్కారమూ, జన్మ రాహిత్యమూ, జన్మాంతరం జీవి గడిపే సైనమూ గురించి ఒక్కక్షణంలోని అరవయ్యోవ భాగం ఆలోచిస్తే చాలు — చక్రనేమిలా తిరిగే ఈ జీవులూ, జీవిస్తూనే ఏర్పరుచుకునే బాంధవ్యాలూ వాటి పరిణామాలూ, తిరిగి పంచభూతాలలో ఏకాకిగా లీనమైపోయే ఈ జీవాత్మ — ఇవన్నీ తలుచుకుంటే మా చెడ్డ బెంగ పుట్టుకువస్తుందే నాకు! ఇవన్నీ ఆలోచించి మనలేము. ఆలోచించకుండా ఏ క్షణమూ గడపలేము.

చాలా తమాషా సమ్మేళనం కదూ!

ఆలోచించినా చిక్కే, ఆలోచించకపోయినా చిక్కే.

అందుకే అహర్నిశలూ ఈ మనస్సు వేగివేగి బాగా అలిసిపోయిన క్షణాల్లో అలా నిద్రకి ఒరుగుతూనే ఒళ్ళెరగకుండా నిద్రాదేవత కటాక్షవీక్షణాల్లో పడిపోతాను.

అసలింతకీ నీ ప్రశ్నకి జవాబు చెప్పకుండా, తెలిసీ తెలియని వేదాంతాన్ని వల్లెవేస్తున్నానని నీకు చాలా కోపంగా ఉంది కదూ.

సరే, అసలు విషయంలోకి దిగిపోతున్నా.

దిగిపోయేముందు మరోమారు హెచ్చరిస్తున్నా.

ఏమని అంటే, నా స్వవిషయాలు ఊబివంటివనీ, నే దిగుతూనే నిన్ను దిగబెట్టేస్తున్నాను కాబట్టి నీ జాగ్రత్తలో నివ్వుండమనీను.

నేను ఉద్యోగంలో చేరడము, యాదృచ్ఛికం కాదు, అసలు నేను చదువుకొని డిగ్రీలని సంపాదించడము అనుకోనిది కాదు.

ఇవన్నీ నా చిన్నప్పటి కలల్లోని దూరపుకొండలు.

బలే మన్నగా, సాఫీగా, అందంగా, హాయిగా కనిపించే దృశ్యాలవన్నీ!

అందుకే ఇంటో ఆసమయానికి ఏమన్నా అందక పోయినా, సందర్భాలకిముందే ఆకాశంలోని ఊహల వంతెనలకి అల్లిబిల్లిగా అల్లుకునిపోయిన నా ఆశల మేడలు నా ఎదురుగా కూలిపోయినప్పుడు ఛిన్నాభిన్నరాలనవడంమినహా మరేం చెయ్యలేకపోయాను.

వాటిని నిర్దాక్షిణ్యంగా పునాదులతో కూల్చి పెకలించిపారేసి, నిస్తేజస్కంగా నిలబడిపోయాను.

## పి. లీల

ఒక్కొక్క మనిషి తన జీవితంలోని ఏకైకాశయ సిద్ధికిగాను, దాని చుటూ తన ఆశల బంగారు సంకెళ్ళని అందంగా అమర్చుకుని, ఒంటిస్తంభం మేడలోని కుమారి తన ఆ చెరనీ, తన కన్నెచెరనీ విడిపించగల రాకుమారునికోసం ఎదురుచూసినట్లు నేనూ ఎంతో సహజంగానే నిలబడ్డాను.

మరి ఆశయాలసిద్ధిమీద దృష్టి కేంద్రీకరించే మనుష్యులు, విశాలీ, అవి నెరవేరనినాడు జీవితంలో ఓటమిని పూర్తిగా అంగీకరించి, వేదాంతిగానైనా మారిపోతారు. లేకపోతే పిచ్చివారుగానయినా తయారవుతారు.

నే నేవిధంగా మారిపోయిందీ అదే సంఘుంతాలూకు ముఖ్య తేల్చిచెప్పవలసిన బాధ్యతమాత్రం నీ భుజస్కంధాలమీదే నిలబెడుతున్నాను, విశాలీ.

యాభైఎకరాల ఆసామీ పెద్దకొడుకు మా నాన్న.

ఒక పెద్ద మోతుబరిరైతు గారాలకూతి మా అమ్మ.

విధి వీళ్ళిద్దరినీ ఓచోట చేర్చి వేడుక చూసేందుకు నిలబడింది.


పూర్వకాలం మనుష్యులు మావాళ్ళని నేను నీక చెప్పింది జ్ఞాపకంఉంది కదూ? ఆ లెక్కని తొమ్మిదో ఏటే మా అమ్మ మా నాన్నచేత మెడలో మూడు ముళ్ళూ వేయించుకోవడంవల్ల పదహారో ఏట ఓ సుపుత్రుడు "అమ్మా, అమ్మా" అంటూ అనుక్షణం వేధించుకుని తినేవాడొకడు తయారయ్యాడు. అప్పటికి జీవితంలో మా నాన్న స్థిరపడిందిలేదు. కానీ, కాళ్ళకి అడ్డాలు పడి వేధించే సుపుత్రుడుమాత్రం ముద్దుముద్దుమాటలతో అత్త, తాత అంటూ పలకరించేవాడు.

వాడు ఏడాదివాడు కావడంతోటే, రెండో సంచిక తయారయిపోయింది. ఇందువలన తన సుఖమూ, తన ఆలి సుఖమూ చూసుకోలేక ఆయన తనయుని సుఖమూ పిల్లలసుఖమూలలోకి దిగిపోయాడు. అందుకే అప్పటికీ, ఇప్పటికీ మా అమ్మ మా నాన్నతో తలుపు వెనకాల నుంచునే మాట్లాడుతుంది.

ముందర పిల్లల ముద్దుముచ్చటలు తీర్చడం కోసం సరదాలు వాయిదావేసుకున్న ఆ దంపతుల సుఖసంతోషాలు, ఆ పిల్లల భవిష్యత్తుకి పునాదులు వేయడంకోసం వాయిదాలపద్ధతిని ఎగేసి, ఓటమిని అంగీకరించి వెనకపడిపోయాయి.

వికసించవలసిన కాలపరిమితి దాటిపోయాక ఒకో పువ్వు వికసించినా అదే సువాసనల నందజెయ్యలేదు.


సృష్టి ప్రతిదానికి కాలనిర్ణయం చెయ్యడం

మీ చిరునవ్వుకు
శోభనిచ్చేవి
మీ పళ్లు

మీ పళ్లు ఆరోగ్యముగా ఉంటే మీరు నవ్వుటకు భయపడనక్కరలేదు. కాని పళ్లనుండి రక్తము కారుట, చిగుళ్లు ఉబ్బుట, నోటి దుర్వాసన, పంటినొప్పి మొదలైన రోగము లుంటే చిరునవ్వు నవ్వుటకు మీకు భయమువేస్తుంది.

"థైమోసిన్" వాడి ఆ బాధలను ఎదుర్కొండి. ఇది పళ్ల రోగములు రాకుండా కాపాడుటయే కాక పళ్లను, చిగుళ్లను ఆరోగ్యవంతముగా ఉంచుటలో కూడ సహాయపడుతుంది.




T. M. THAKORE & CO.
43, Churchgate St., Bombay-1.

Stockists: SURAJ Medical Hall, Narayanguda, HYDERABAD-29.

వలన ఉరుముల మెరుపులు గర్జిస్తున్నావేళ తొలుదు పిడుగుర్రాల రథసారథి!

ఏ ఒక్క క్షణమైనా సమీరుడు వాలుగు గోడల మధ్య విశ్రాంతికోసం ఆగిపోతే, సర్వసృష్టి స్తంభించి పోదా?

ఒక్క లిప్తకాలం కాలపురుషుడు బద్ధకిస్తే కాలచక్రం గతి ఏమిటి?

వంటకి నీరందించవలసినకాలంలో అందించక ఆపైన అధికంగా అందించినా, అసలందించకున్నా ఫలితం వంట నాశనమేగా?

అనుభవించవలసిన వయసులో, అనుభవించగలిగే వేళల్లో, అన్నిటికీ సుదూరంలో నిలబడి, పిల్లల భవిష్యత్తుగూర్చి బంగారుకలలుకంటూ, ఆ కలల తన్మయత్వంలో రోజులను క్షణాలుగా గడిపేస్తూ, వేళకింత తిండి తినాలనీ, అనారోగ్యాలకి మందులిమ్ము కోవాలనీ చలికాలంలో శరీరాన్ని చలిబాధనుండి దాచుకోవాలనీ, సంఘంలో పరువు నిలబడాలనే వంకతో ఈకాలం పిల్లల్లా వందలకి వందలు వేషభాషలకు వెచ్చించ బడాలనీ — ఇవేమీ తెలుసుకోకుండానే జీవితంలోని వలభయ్యోసడిలో ప్రవేశించి, అటు తలిదండ్రులవల్లనూ సుఖపడలేక ఇటు పిల్లల సంరక్షణలో తమకుతామై సుఖాలను ఆహ్వానించుకోలేక వార్ధక్యదశలో ఏ పిల్లలకైతే తమకంటూ ఏమీ మిగుల్చుకోకుండా వెచ్చించి ఒంటరిగా, ఏకాకిగా నిలబడిపోయారో ఆ తల్లి తండ్రులు తమ జీవితంలో ఏ కొన్ని క్షణాలు సుఖపడినా చాలుననే ఆశతో కళ్ళకు గంతలు కట్టుకుని ముందుకురికాను.

పుట్టింది తాలూకాఫీసు గుమాస్తా కడుపున అయినా, పెరిగిన వాతావరణంమట్టుకు రాచదర్జాల లోగిళ్ళలో . . . మా అన్నదమ్ములు!

ఇందులోని చిత్రమేమంటే, యాభై ఎకరాల ఆసామీకి కటికదరిద్రంతో గుమాస్తాజీవితం గడిపిన నాన్నకి నలభై దాటినాకే ఆయనవంతు ఆస్తి ఆయనకి హస్తగతం కావించబడ్డది.

మరి, ఆ గుమాస్తాజీతంతో ఆయన ఏ విధంగా తమ పిల్లల హిరణ్యాక్షవరాలు తీర్చగలిగారో తెలియక సృష్టికర్త ముక్కున వేలేసుకున్నాట్ట!

మానవకోటిమాత్రం ఈ చోద్యానికి బుగ్గలు నొక్కుకుంది.

ఇటువంటి పరిస్థితుల్లో ఇద్దరన్నల తరవాత జన్మించిన నేను, ఆడపిల్లనవడంకాబోలు ప్రతి విషయాన్నీ కూలంకషంగా పరిశీలించి, ఆత్మల సర్వస్వం త్యాగంచేసే తల్లితండ్రుల ధీరత్వంముందు నిలబడలేక చాటుమాటుగా శోకించిన సందర్భాలెన్నో!

మరో చీర లేక, నాన్న ఆఫీసుకి వెళ్ళడం తడవుగా ఆ చీర ఉతికి ఆరవేసుకుని, అది ఆరేవరకూ ఏదో ఒకటి చుట్టబెట్టుకుని, తిరిగి నాన్న ఇంటికి చేరేవేళకి కడిగిన ముత్యంలా అలంకరించుకుని, చీర కట్టుకుని ఆఫీసునుండి వచ్చే ఆయన అలసట తీర్చకలిగే భార్య లభించిన నాన్న అదృష్టం మరొకరికి లేదు.

అడిగినదే తడవుగా పిల్లల కోరికలని తీర్చిన ఆ తల్లితండ్రుల మంచితనాలు ఉత్త స్వార్థపూరిత



కరుణామయి

చిత్రం — జి భాస్కరస్వామి (కరీంనగర్)

వాతావరణంలో పెరిగిన పిల్లలకు వేళకానితనంగానూ అసమర్థతగాను, దౌర్బల్యంగాను కనిపించవూ మరి?

ఎన్నో విధాలుగా తంటాలుపడి చదువులు చెప్పించిన తల్లితండ్రుల ఋణం తీర్చుకోవాలని ప్రయత్నించడం అనేది సముద్రాన్ని తెప్పతో దాటేందుకు యత్నించడం, వెంట్రుకమీద నిలబడి నాట్యంచేయడానికి శవాలు చెయ్యడం, కొండని గోటితో తవ్వడానికి యత్నించడంలాంటిదని ఏపాటి ఆలోచనాజ్ఞానం ఉన్న మనిషైనా గ్రహించ గలడు! అవునా?

వేళ కన్నీ అందించి, "ఇది లేదు" అనే పదం వాళ్ళ చెవిని పడనీయకుండా అపురూపంగా పెంచారు మా తల్లితండ్రులు ఇంతమందినీమా.

వృక్షశాస్త్రంలో ఒక తమాషాజాతి మొక్కలున్నాయి. వాటిని "పేరసైట్సు" అంటారు.

మరో మొక్క మాను నాశ్రయించుకుని కొన్ని కేవలం నీటికోసం, ఖనిజలవణాలకోసం ఆ మొక్క మీద ఆధారపడితే, మరో రకం ఎదటిమొక్క వేళ్ళ నాశ్రయించుకుని, కేవలం సంతానాభివృద్ధికోసం పువ్వుల్నేపూసి, మిగతా ఖనిజలవణాలకోసం, పిండిపదార్థం సంతంటిపెట్టుకున్న మొక్కని పీల్చి పిప్పిచేస్తాయిట!

అంత అపురూపంగా పెరిగిన పిల్లలు, సంపాదించి, తల్లితండ్రులను కూర్చోబెట్టి సుఖపెట్టగలిగే వయస్సు దాటినా ఆ రెండోరకం జాతి మొక్కలలాగున వయసు మళ్ళిన తల్లితండ్రులనే పేధిస్తూంటే వికేమనిపిస్తుంది, విశాలీ?

భగవంతుడు నిన్ను కేవలం జన్మమాత్రం చేతనే తల్లితండ్రులను ఆ విధంగా సుఖపెట్టగలిగే అవకాశాలనుండి వంచించినప్పుడు, జన్మ నిచ్చిన ఆ సర్వేశ్వరుని అభిమతాన్నే ధిక్కరించి, మగపిల్లవాడులా ఆ సమయానికి, అటువంటి పుణ్యదంపతులకు సహాయం చెయ్యా లనిపించదూ?

అనిపిస్తుంది . . . అవునా?

ఆ అనిపించడంలోనే దానివల్ల రాబోయే లాభ నష్టాలనుసైతం ఆలోచించకుండా కుటుంబానికి సహాయంకోసం అనుకుంటూ ఉద్యోగరంగంలోకి దుమికాను నేను, విశాలీ.

ఇప్పుడు తెలిసిందా, నా అంతరంగంలో ఇన్నేళ్ళనుంచి అణిచిపెట్టుకున్న వ్యథ?

కాని ఆ దుమకడంలో వెనకముందు లాలోచించకుండా మడిగుండాల్లో దూకేయడంవల్ల నాపై మన్న ఇద్దరన్నయ్యల స్వంతఖర్చులకే ఏమాత్రం సరిపోయేదికాదు నా సంపాదన.

పెళ్ళి కానంతవరకూ తల్లితండ్రులూ ఆపైన భర్త ఆడపిల్లకి సర్వస్వం అని తెలుసుండీ నా సంపాదన గూర్చి ఇంట్లోనే ఏ విధమైన కల్లోలాలు జరుగుతాయో అనే పిరికితనంలో ఆఖరి పైసవరకూ వాళ్ళ చేతుల్లో పోసి నా ఆశయాలసిద్ధికై రాబోయే శుభగడియలకోసం


## లాభదాయకం, అధునాతనం అయిన చిన్న తరహా కుటీర పరిశ్రమ కొద్ది పెట్టుబడితో ప్రారంభించండి

కొద్ది పెట్టుబడితో పూర్తికాలికంగాగాని సహాయ పరిశ్రమగాగాని లఘుపరిశ్రమ ప్రారంభించ దలచుకున్నవారు 'అధునాతన కుటీర పరిశ్రమలు' అన్న తెలుగు గ్రంథాన్ని (రెండవ ముద్రణ చదవాలి. లాభదాయకమైన లఘుపరిశ్రమలు, ముడిపదార్థాలు దొరుకుచోట్లు, యంత్రాలను వాయిదాలపద్ధతి తెప్పించుకోవడం, లఘుపరిశ్రమలకు ప్రభుత్వసహాయం వగైరా యెన్నో విషయాలు దీనిలో ఉన్నాయి. 960 పుటలు, 350 బొమ్మలు, గుడ్డబైండ్ ప్రతి ధర రూ. 15—50. తపాల ఖర్చు రూ. 2—00. ఇతర ప్రతులు: ఇంగ్లీషు, మరాఠీ రూ. 15—50, హిందీ రూ. 16—00. గుజరాతీ, మళయాళం, తమిళం, కన్నడం రు. 13.

COTTAGE INDUSTRY (ASJ-97) P.B. 1262, Behind Recruiting office
Near Red Fort, Jamuna Road, Delhi-6 Telephone: 262835.

ఎంతో ఆశగా ఎదురుచూసేదాన్ని భవిష్యత్తుమీద బోలెడు నమ్మకం ఉంచుకుని.

కానీ, పైనుండే అదృశ్యశక్తికి జన్మ నెదిరించిన నా పోకడ నచ్చక, ఆశయంలో లోపం లేక పోయినా, దురదృష్ట వంతులకి సహాయపడ నుద్యమించాను. కాబట్టి విధిని నా మీదకి వ్యతిరేకపు దిక్కునుండి వంచించమని పురమాయించాడు.

ఇది మరి ఘోరమయిన అన్యాయంకదూ, విశాలీ?

నేనేమైనా సుడిగాలిలో దీపం పెట్టి ప్రార్థించానా?

ఎదటివాళ్ళల్లో మంచి మార్పు తెచ్చి కథని సుఖాంతం చెయ్యమన్నానా?

"నా ప్రయత్నాలు నేను చేసుకుంటాను కాస్త సహాయంచెయ్యవయ్యా మహానుభావా" అంటే అది తప్పా? నువ్వే చెప్పు, విశాలీ?

కానీ అది ఘోరంక్రిందే పరిగణింపబడింది.

అన్యాయంక్రిందే లెక్కించబడింది.

ఎప్పుడమకున్నావ్?

భరించగలిగినంతకాలం భరించి, నాకు దైవమిచ్చిన సమయం — అదే పెళ్ళి ఏక్షణంలోనైనా అయితే — అసలు ఏ రకమైన సహాయానికీ వీలుండదనే భ్రమ మాట అటుంచి, అవకాశాలు తక్కువలో అపురూపంగా పిల్లల్ని పెంచిన ఆ తలిదండ్రులను సుఖపెట్టగలిగే సమయం అతి తొందరలో రావాలనే ధ్యానంతో ఉద్యమంలోకి ప్రవేశించిన నేను, మాను కలిగి ఆధారం సహాయంతో పాకే తీగల్లా తయారయ్యే అన్నదమ్ములను చూసి ఏం చెయ్యాలో ముందు ఊపిరాడలేదు!

ఆ తరవాత ద్రాక్ష, బోగంవిల్లా తీగల్లా మొదట కొద్దిగా ఆధారం సహాయంతో పైకి లేచి చివరికి ఆ ఆధారాన్నే తన మ్రానుతో చుట్టి బంధించి వడేసే దృశ్యాలు కొన్ని కొన్ని చదివి, మరి లాభం లేక కదలిక మానేసి, విధులను ఆపేసి, ఒక్క ముప్ఫై నిమిషాలు ఆగిన నేను, ఆ ముప్ఫై నిమిషాలకోసం మారిపోయిన మనుష్యుల మనస్తత్వాలు, సన్నివేశాలూ చూసి దిమ్మెరపోయి, ఏవైతే వంకలరూపంలో నన్నంటుతాయని భయపడి, ఆత్మకి వ్యతిరేకంగా, ఆశయాలకి దూరంగా, అభిమతానికి విరుద్ధంగా నడిచానో అవే — "ఆడపిల్ల సంపాదించిపెట్టనక్కరనూ లేదు, అది మనల్ని హీనంగా చూడనక్కరనూలేదు. అయినా ఆ సంపాదన చూసే దాని కింత అహం, గర్వమూను" అంటూ ఏ మాటలకైతే వెరచి వివేక శూన్యురాల్లా, కర్తవ్యవిమూఢనై నిలబడ్డానో అవే ఈ లా వచ్చి గుచ్చేసరికి విస్తేజపడడం నా వంతయిందే, విశాలీ!

ఇదంతా చదువుతూంటే నీ కేదో విచిత్రంగా కనిపిస్తోంది కదూ.

నీ కెంత విచిత్రంగా కనిపిస్తోందో, నా కంత భయంకరంగా కనిపిస్తోందే, మరి. కానీ, జరిగిపోయిన దాన్నిగూర్చి మనమేం చెయ్యలేం!

జరుగుతున్నదీ, జరుగనున్నదీ కనీసం మన ప్రయత్నాలకు అవకాశాలుగా ఉంటాయి.

కని, పెంచి పిల్లలమీద ఇంతింతలేసి మమతలు పెంచుకుని తమ సుఖాలూ ఆరోగ్యాలూ అన్నిటినీ వెనక్కినెట్టిన దోషం మా తల్లితండ్రులదా? లేక — అత్యంత స్వార్థంగా పెంచబడ్డ ఒకమూల ఏ రకప్పు పువ్వులు పూయగలవో ఆ సువాసనలనే వెదజల్లిన అటువంటి మనుష్యుల మనస్సులో మార్పునూహించి, పరోక్షంగా మరింత దోహదంచేసి, నాకు లభించిన స్వల్పావకాశాలని స్వైతం నాశనం చేసుకుని, వంచితనైన నాదా దోషం?


ఇప్పుడు చెప్పు, విశాలీ, ఈ అనురాగాలనేవి ఎండమావుల్లాంటివనీ, దరిదాపుల్లోనే కనిపించినట్లు ఊరిస్తూ, దూరతీరాలవరకూ పరుగెత్తించి, వెక్కిరించి, ఒంటరిగా మిగిల్చేవి కావా మరి? ఇప్పుడు మావాళ్ళకి మిగిలిందేమిటి? అందుకే "కడు దూరం అనురాగం ... కడకు మిగిలేది శోకం" అనేది అక్షర లక్షల విలవైన మాట.

ఇక నేమంటా.

వి సుచిత్ర. ★


# ఏజంట్లు కావలెను

సుప్రసిద్ధమైన అఖిల ప్రపంచ పోర్టబుల్ ట్రాన్సిస్టరు "నేషనల్ డీలక్స్" అమ్మకమునకు 35% కమిషను మీద




ఏజంట్లు కావలెను. శాంపిల్ ట్రాన్సిస్టరుకు వ్రాయుండి.

ROMER AGENCIES,
P.O. Box 1441, (A.P. 27), Delhi-6.



Shilpi SC 53/67 Tel

# ఆరోగ్యము

బాగుగా ఉండేలా చూచుకొనుటకు
మీకు ముఖ్యమైన

# విటమినులు

మరియు

# ఖనిజ లవణములు

ప్రతిరోజు కావాలి...



వాటిని పొందుటకు ఒక

# విమ్‌గ్రాన్

బిళ్ల మాత్రమే చాలును

దీనిలో 11 ముఖ్యమైన విటమినులు మరియు 8 ముఖ్యమైన ఖనిజ లవణములు కలవు
ఒక విమ్‌గ్రాన్ మిమ్మల్ని రోజంతా శక్తివంతముగా ఉంచుతుంది. విమ్‌గ్రాన్‌ను నేడే కొనండి!

SQUIBB SARABHAI CHEMICALS ® రిజిష్టర్డ్ ట్రేడ్ మార్కు